# జపాన్ ప్రధానితో ప్రధాన మంత్రి సమావేశం

మే 20, 2023

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 20 మే 2023న హిరోషిమాలో జరిగిన G-7 శిఖరాగ్ర సదస్సు సందర్భంగా జపాన్ ప్రధాన మంత్రి గౌరవనీయులు శ్రీ ఫ్యూమియో కిషిడా తో ద్వైపాక్షిక సమావేశాన్ని నిర్వహించారు.

2. ఈ ఏడాది మార్చిలో ప్రధాన మంత్రి కిషిదా భారతదేశ పర్యటన తర్వాత 2023లో ఇది వారి రెండవ సమావేశం.

3. 2023 మార్చిలో ప్రధాని మోదీ బహుమతిగా ఇచ్చిన బోధి మొక్కను హిరోషిమాలో నాటినందుకు ప్రధాని కిషిడాకు ప్రధాని ధన్యవాదాలు తెలిపారు.

4. భారత పార్లమెంటు ప్రతి సంవత్సరం హిరోషిమా దినాన్ని స్మరించుకునే విషయాన్ని గుర్తుచేసుకున్న ప్రధాన మంత్రి, ఈ సందర్భంగా జపాన్ దౌత్యవేత్తలు ఎల్లప్పుడూ హాజరవుతారని పేర్కొన్నారు.

5. నాయకులు తమ సంబంధిత G-20 మరియు G-7 ప్రెసిడెన్సీల ప్రయత్నాలను సమన్వయం చేసే మార్గాలను చర్చించారు. గ్లోబల్ సౌత్ ఆందోళనలు మరియు ప్రాధాన్యతలను హైలైట్ చేయవలసిన అవసరాన్ని ప్రధాన మంత్రి నొక్కి చెప్పారు.

6. సమకాలీన ప్రాంతీయ పరిణామాలపై ఇరువురు నేతలు అభిప్రాయాలు పంచుకున్నారు. ఇండో-పసిఫిక్‌లో లోతైన సహకారాన్ని కూడా వారు చర్చించారు.

7. ద్వైపాక్షిక ప్రత్యేక వ్యూహాత్మక మరియు ప్రపంచ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే మార్గాలపై నాయకులు అంగీకరించారు. విద్య, స్కిల్ డెవలప్‌మెంట్, టూరిజం, లైఫ్‌స్టైల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ (లైఫ్), గ్రీన్ హైడ్రోజన్, హై టెక్నాలజీ, సెమీకండక్టర్స్ మరియు డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాలపై చర్చలు జరిగాయి. ఉగ్రవాదంపై పోరు, ఐక్యరాజ్యసమితి సంస్కరణలపై కూడా చర్చించారు.

**హిరోషిమా**

**మే 20, 2023**